నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
7 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు






# వైసీపీ కొంప ముంచిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్..!

- సీనియర్ నేతల మాట పెడ చెవిన. పెట్టిన జగన్.!
- ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను వ్యతిరేకించిన రైతులు
- ప్రచారం చేసి విజయం సాధించిన కూటమి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జగన్ ప్రభుత్వం ఘోరంగా ఓడిపోవడానికి ప్రధాన కారణం అని కొంతమంది వైసీపీ నేతలు భావిస్తున్నారు, ఈ యాక్ట్ ను పెద్ద ఎత్తున ప్రచారం చేయడం తెదేపా కూటమి నేతలు సఫలీకృతులయ్యారు. ఈ ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. వైకాపా ప్రభుత్వం ఈ యాక్టు ను కేంద్ర ప్రభుత్వంపై నెట్ ఎందుకు ప్రయత్నించినా రైతులు మాత్రం నమ్మలేదని తెలుస్తోంది. ఇక ప్రతి సర్టిఫికెట్, పట్టాదార్ పాస్ పుస్తకాలు, సచివాలయంలో జరిగే రిజిస్ట్రేషన్. పత్రాలపై జగన్ ఫోటో ఉండటం కూడా ఆ పార్టీకి పెద్ద మైనస్ గా మారింది. జాతీయ స్థాయిలో ఈ సర్టిఫికెట్లకు చెల్లుబాటు లేదని కొన్ని దృష్టాంతాలు ఎదురయ్యాయి. 2022లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అసెంబ్లీలో మెజారిటీ ఎమ్మెల్యేలు అన్న ఆమోదించింది. దీనిపై అప్పట్లోనే

మిగతా 3వ పేజీలో

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి: ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్** : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీతుషార్ డూడి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పబ్లిక్ అనౌన్సింగ్ సిస్టం ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో స్పెషల్ పార్టీ పోలీసులతో పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో వున్న పోలీస్ పికెట్లను తనిఖీ చేస్తూ విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది అయా ప్రాంతాల్లో ఏమైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందజేయాలని సూచనలిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో పని చేస్తున్న అధికారులు సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కేబినెట్లో ఎవరికి ఛాన్స్ దక్కేనో..!

**రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ రూపకల్పనపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన ఒక అంచనాకు వచ్చినట్లు తెదేపా నాయకులు చెబుతున్నారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన యువత, సీనియర్ నేతలతో మంత్రివర్గం కూర్పు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇక అన్ని సామాజిక వర్గాలకు ఈసారి ప్రాధాన్యత కల్పించాలని బాబు దృఢ సంకల్పంతో ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. ఈ పరిస్థితిలో గెలుపొందిన పలువురు సీనియర్ తెదేపా ఎమ్మెల్యేలు. మంత్రివర్గంలో భర్త దక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే జిల్లాలో గెలుపొందిన ఎమ్మెల్యే లందరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని మంత్రివర్గంలో స్థానం కల్పించేలా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో మంత్రివర్గ కూర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే...**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



చంద్రబాబు క్యాబినెట్‌లో ఎవరెవరికి మంత్రి పదవులు దక్కబోతున్నాయి అన్న విషయంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏపీలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి చరిత్రాత్మక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సంగతి తెలిసిందే. . ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 స్థానాల్లో 16 స్థానాలను తెదేపా కైవసం చేసుకోగా పొత్తులో భాగంగా తెనాలి స్థానాన్ని జనసేన కైవసం చేసుకుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైకాపా పూర్తిగా చతికిల రాష్ట్రంలో అఖండ విజయం సాధించిన పేద కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు రాష్ట్రంలో 4 వ సారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12వ తేదీ ప్రమాణస్వీకారం చేస్తాడనే వార్తలు వస్తున్నాయి. టీడీపీ పోటీ చేసిన 144 స్థానాల్లో 135 స్థానాలను కైవసం చేసుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. జనసేన 21 స్థానాలు, బీజేపీ 8 స్థానాలతో కలుపుకుంటే మొత్తం టీడీపీ కూటమి 164 స్థానాలతో

మిగతా 3వ పేజీలో

- పలువురు నేతల ప్రయత్నం
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 8 మంది కొత్త వారి ఎమ్మెల్యేగా ఎన్నిక
- మంత్రివర్గంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్న బాబు
- సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నాకు ఛాన్స్ దక్కే అవకాశం
- మంత్రివర్గ జాబితా పై ప్రాథమిక అంచనాకు వచ్చిన బాబు

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

1. 2023లో వివిధ ప్రాజెక్టుల నిమిత్తం భారత్ కు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ఎన్ని బిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేసింది?
 1. 2.6 2. 3.7
 3. 1.7 4. 4.7

2. గగనతలం నుంచి భూమి పైనున్న లక్ష్యాలను ఛేదించగల రుద్రమ్-2 అనే క్షిపణిని భారత్ ఇటీవల విజయవంతంగా పరీక్షించింది. వైమానిక దళానికి చెందిన ఏ యుద్ధ విమానం నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించడం జరిగింది ?
 1. తేజస్
 2. మిగ్-27
 3. సుఖోయ్-30
 4. రాఫెల్

3. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?
 1. అగ్ని బాణ్ రాకెట్ ను చెన్నై ఐఐటీ కేంద్రంగా పనిచేసే అగ్ని కుల్ కాస్మోస్ అనే సంస్థ రూపొందించింది.
 2. 300 కిలోల పెలోడ్‌ను రాకెట్ 700 కిలోమీటర్ల కక్షలోకి తీసుకెళ్లగలదు.
 3. ప్రపంచంలోనే మొదటి సింగిల్ పీస్ 3డి ప్రింటెడ్ ఇంజన్ ను ఇందులో ఉపయోగించారు.
 4. పైవన్నీ సరైనవి

4. పొగాకు ఉత్పత్తి మరియు వినియోగంలో అగ్రస్థానంలో ఉన్న దేశం ఏది?
 1. చైనా
 2. జపాన్
 3. భారత్
 4. బంగ్లాదేశ్

5. సింగరేణి సంస్థ విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గును మండించడం వల్ల వెలువడుతున్న సల్ఫర్ డయాక్సైడ్ ను నియంత్రించేందుకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎన్ని కోట్లతో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (FGD) ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నది?
 1. 800 కోట్లు 2. 700 కోట్లు
 3. 500 కోట్లు 4. 600 కోట్లు

6. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?
 1. ఒడిస్సా లోని నైనీ బొగ్గు గనిలో బొగ్గును ఉత్పత్తి చేయడానికి సింగరేణి సిద్ధమవుతున్నది.
 2. సెప్టెంబర్ 2024 నుంచి ఈ బొగ్గు గనిలోబొగ్గును ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది.
 3. ఏడాదికి పది మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుంది.
 4. ఈ బొగ్గు గనిలో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు అంచనా.
 1. 1,2 మాత్రమే
 2. 2,3 మాత్రమే
 3. 3,4 మాత్రమే
 4. పైవన్నీసరైనవి

7. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవంను ఏ తేదిన నిర్వహిస్తారు?
 1. మే 30 2. జూన్ 2
 3. మే 28 4. జూన్ 5

8. 2023-24 లో స్థిర ధరల వద్ద జీడిపి ఎన్ని లక్షల కోట్లుగా నమోదైనట్లు ఎన్ఎస్ఓ పేర్కొంది?
 1. 170.82 లక్షల కోట్లు
 2. 173.82 లక్షల కోట్లు
 3. 167. 78 లక్షల కోట్లు
 4. 169.45 లక్షల కోట్లు

9. ఇజ్రాయిల్ మరియు హమాస్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఏ దేశ అధ్యక్షుడు ఒక కొత్త ఒప్పంద ప్రతిపాదన తీసుకురావడం జరిగింది?
 1. జపాన్ 2. చైనా
 3. అమెరికా 4. బ్రిటన్

10. దేశంలోనే 150 ప్రధాన జలాశయాలలో నీటిమట్టం ఎంత శాతానికి పడిపోయినట్లు కేంద్ర జల సంఘం వెల్లడించింది?




 1. 23% 2. 32%
 3. 42% 4. 27%

11. ఇటీవల ఏ రాష్ట్రంలో పాఠశాల విద్యలో భాగంగా విద్యార్థులకు కృత్రిమ మేధా సంబంధిత జ్ఞానాన్ని అందించాలని నిర్ణయించడం జరిగింది?
 1. ఆంధ్రప్రదేశ్
 2. కేరళ 3. కర్ణాటక
 4. తెలంగాణ

12. వాణిజ్య ఎగుమతుల్లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత శాతం వృద్ధిని నమోదు చేసింది?
 1. 2.63% 2. 4.63%
 3. 3.63% 4. 4.63%

13. ఐక్యరాజ్యసమితి పర్యావరణ విభాగంలో భాగమైన "కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ "సబ్సిడియరీ సంస్థకు ఇటీవల చైర్మన్ గా ఎన్నికైన వారు?
 1. రవీంద్రారెడ్డి
 2. అచల్ రెడ్డి
 3. సురేష్ కుమార్
 4. అరవింద్ గోయల్

14. సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో లైంగిక వేధింపుల పై వచ్చే ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి సంబంధించి ఎవరి నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది?
 1. జస్టిస్ వై. చంద్రచూడ్
 2. జస్టిస్. బి. వి. నాగరత్న
 3. జస్టిస్ మహాలక్ష్మి
 4. జస్టిస్ హిమా కోహ్లి

15. ఇటీవల ఏ దేశానికి సంబంధించిన శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే మొదటిసారిగా చెక్కతో ఉపగ్రహాన్ని తయారు చేయడం జరిగింది?
 1. అమెరికా 2. చైనా
 3. జపాన్ 4. జర్మనీ

16. 2024 లోక్ సభకు ఏడు దశలో జరిగినఎన్నికలకు సంబంధించి సరాసరి ఎంత శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది?
 1. 61.63%
 2. 66.71%
 3. 64.98%
 4. 69.16%

17. మొదటి హరిత హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగ గెయిల్ ఇండియా ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించింది?
 1. ఉత్తర ప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
 3. గుజరాత్ 4. మహారాష్ట్ర

18. 77 వ కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో "అన్సర్టైన్రిగార్డ్" విభాగంలో ఉత్తమ నటిగా అవార్డు గెలుచుకున్న భారతీయ నటి ఈ క్రింది వారిలో ఎవరు?
 1. ఐశ్వర్యరాయ్
 2. ప్రియాంక చోప్రా
 3. అనసూయసేన్ గుప్తా
 4. దీపికా పదుకొనే

19. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఏడు దశల్లో కలిపిపోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఎంతమంది నిరక్షరాస్యులు ఉన్నారు?
 1. 121 2. 124
 3. 151 4. 135

20. లండన్ లో ప్రతిష్టాత్మకమైన "అమల్మానే మహిళా సాధికారత పురస్కారం "అందుకున్న అర్తి ఏ రాష్ట్రానికి చెందినవారు?
 1. ఉత్తరప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
 3. పశ్చిమబెంగాల్ 4. గుజరాత్

21. ఎవరెస్టు శిఖరాన్ని అత్యంత వేగంగా అధిరోహించిన మహిళగా రికార్డు సృష్టించిన పుంజోలామా ఏ దేశానికి చెందినవారు?
 1. శ్రీలంక 2. భారత్
 3. బంగ్లాదేశ్ 4. నేపాల్

22. టోలామ్ ఇటీవల ఏ దేశానికి కొత్త అధ్యక్షుడిగా నియమితులయ్యారు?
 1. నైజీరియా 2. కెన్యా
 3. వియత్నాం 4. సూడాన్

23. ప్రపంచ ఆర్థిక వేదిక విడుదల చేసిన ప్రయాణ పర్యాటక అభివృద్ధి సూచి 2024 ప్రకారం భారత్ యొక్క ర్యాంక్?
 1. 37 2. 39
 3. 47 4. 59

24. ఎయిర్ ఇండియా చీఫ్ ఫైనాన్షియల్ అధికారిగా ఇటీవల ఎవరిని నియమించారు?
 1. సంజయ్ శర్మ
 2. రాహుల్ శర్మ
 3. జితేంద్ర కుమార్ సింగ్
 4. రాజీవ్ కుమార్

25. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన మరియు శక్తివంతమైన న్యూక్లియర్ స్టెల్త్ బాంబార్" బీ-21 రైడర్" చిత్రాలను ఏ దేశానికి చెందిన వాయుసేన తొలిసారిగా విడుదల చేసింది?
 1. అమెరికా 2. చైనా
 3. రష్యా 4. జపాన్

26. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ కు సంబంధించి ఈ క్రింది వానిలో సరైన వాటిని గుర్తించండి
 ఎ) కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతీయులు మూడు అవార్డులు దక్కించుకున్నారు.
 బి) పాయల్ కపాడియా దర్శకత్వం వహించిన 'ఆల్ వి ఇమాజిన్ ఆజ్ లైట్' చిత్రానికి గ్రాండ్‌ప్రిక్స్ అవార్డు దక్కింది.
 సి) 'ద షేమ్‌లెస్' చిత్రంలో తన నటనకు గాను అనసూయసేన్ గుప్తా 'అన్ సెర్టెన్ రిగార్డ్' విభాగంలో ఉత్తమ నటి అవార్డును సాధించారు.
 డి) 'ద షేమ్‌లెస్' చిత్రాన్ని బల్గేరియా దర్శకుడు కన్‌స్టాన్టిన్ బోజనోవ్ తెరకెక్కించారు.
 1. ఎ,బి,సి 2. ఎ,బి,సి,డి
 3. బి,సి,డి 4. ఎ,బి,డి

27. బ్రిటీష్ సిట్‌కామ్ వీ ఆర్ లేడీ పార్ట్స్ అన్న సిరీస్‌లో నటించిన ప్రముఖ వ్యక్తి ఎవరు.
 1. మలాలా యూసఫ్‌జాయి
 2. అనసూయసేన్ గుప్తా
 3. ప్రియాంక చోప్రా
 4. పై వారెవరూ కాదు

28. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'సన్‌ఫ్లవర్స్ వర్ ది ఫస్ట్ వన్స్ టు నో' చిత్రం స్టూడెంట్ డైరెక్టర్ విభాగంలో 'లా సినెఫ్' పురస్కారానికి ఎంపికైంది. దర్శకత్వం వహించినదెవరు
 1. చిదానంద ఎస్ నాయక్
 2. అనసూయసేన్ గుప్తా
 3. కన్‌స్టాన్టిన్ బోజనోవ్ 4. పై వారెవరూ కాదు

జవాబులు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)3 | 3)4 | 4)1 | 5)2 | 6)4 |
| 7)1 | 8)2 | 9)3 | 10)1 | 11)2 | 12)1 |
| 13)2 | 14)4 | 15)3 | 16)3 | 17)2 | 18)3 |
| 19)1 | 20)1 | 21)4 | 22)3 | 23)2 | 24)1 |
| 25)1 | 26)2 | 27)1 | 28)1 | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్(suryaapragna71@gmail.com)కు లేదా **7288890072** వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిర విద్యార్థులకు బహుమతి ప్రధానం

**గుంటూరు,మేజర్ న్యూస్ :** మహిళా బాలల గ్రంథాలయం గుంటూరు బృందావన గార్డెన్స్ నందు వేసవి విజ్ఞాన శిబిరములో 45 మంది విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు. వీరు గత 23 రోజుల నుండి గ్రంథాలయమునకు వచ్చి కథలు చదవడం, చెప్పడం, పద్యాలు నేర్చుకోని చెప్పడం, డ్రాయింగ్ వేయడం, యోగా చెయ్యడం చేసారు.వివిధ రంగు పేపర్లతో వివిధ రకాల పేపర్ క్రాఫ్ట్ నేర్చుకోని,వారి స్వంతంగా పేపర్తో ఫ్లవర్ వాజ్ లు,ఫ్లవర్స్, డెకరేషన్ వస్తువులు తయారు చేసారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో వారం వారం నిర్వహించిన



వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా గ్రంథాలయ కార్యదర్శి శ్రీమతి వంకదారి సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ పిల్లలందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నందుకు మెచ్చుకున్నారు.వారు చెప్పిన,కథలు, పద్యాలు విన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయంలోగల వివిధ పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని కోరారు. గ్రంథాలయంలో సభ్యులు గా చేరి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయంలో అందించే సేవలను సద్వినియోగ పరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా ప్రభుత్వ స్కూల్ టీచర్ సురేష్ పాల్గొన్నారు. పిల్లలు అందరు సభ్యులు గా చేరి గ్రంథాలయములోని కథలు పుస్తకాలను ఇంటికి తీసుకెళ్ళి చదివి, మార్చుకోవాలని గ్రంథాలయాధికారి బి. శకుంతల కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పి. కోటేశ్వరి, పి. సుధాకర్, సి.హెచ్ లక్ష్మి పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు వి.సుబ్బరత్నమ్మ బహుకరించారు.



నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న లోకేష్ దంపతులు

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ గురువారం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించారు. స్వామివారికి లోకేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ఈవో అన్నపరెడ్డి రామకోటి రెడ్డి ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బుధవారం ఆలయ పురిహితులు ఈవో రామకోటిరెడ్డి ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసానికి వెళ్లి స్వామి వారి ఆలయానికి దర్శనానికి రావలసిందిగా ఆహ్వానించారు దీనితో ఆయన స్పందించి గురువారం మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, నేతలు దామర్ల రాజు, పోతినేని శ్రీనివాసరావు, గోవాద దుర్గారావు ఇంకా పలువురు నేతలు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సోదరుల కృషి మరువలేనిది - గల్లా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ సోదరుల కృషి మరువలేనిదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. గురువారం చంద్రబాబు నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిసి తన గెలుపులో కీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ కు గల్లా మాధవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... గతంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించిన మాధవి, నేడు ప్రజా ప్రజాప్రతినిధిగా సమర్థవంతంగా నిర్వర్తిస్తారన్న నమ్మకం తనకు ఉందని, పేదల మనిషి మాధవి అని మందకృష్ణ మాదిగ అభినందించారు.



# వైసీపీ కొంప ముంచిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్..!

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం బలంగా ఉండడంతో ఈ విమర్శలను పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ఈ యాక్ట్ వైకాపా ప్రభుత్వ కొంప ముంచిందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వైకాపాలో ఉన్న కొంతమంది సీనియర్ నేతలు దీనిని వ్యతిరేకించినా జగన్ కు చెప్పే సాహసం చేయలేకపోయారు. ఎన్నికల ముందు ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ఆలోచనలో పడ్డారు. తమ భూములకు రక్షణ ఉండదు అనే నిర్ణయానికి వచ్చిన రైతులు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత పెంచుకొని ఓటుతో తమ సత్తా చాటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్... 2022లో అసెంబ్లీలో వైసీపీ సభ్యులు మెజారిటీ బలంతో పాస్ చేసుకున్న ఈ చట్టం 2024లో తమ మెడకు చుట్టుకుంటుంది అని జగన్ అస్సలు ఊహించి ఉండరు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్... 2022లో అసెంబ్లీలో వైసీపీ సభ్యులు మెజారిటీ బలంతో పాస్ చేసుకున్న ఈ చట్టం 2024లో తమ మెడకు చుట్టుకుంటుంది అని జగన్ అస్సలు ఊహించి ఉండరు. సరిగ్గా ఎన్నికల ముంగిట ఈ చట్టం పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేసింది ఏపీ ప్రభుత్వం. కేంద్రం అన్ని రాష్ట్రాల్లోనూ ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆదేశించిందని, అందుకు తాము మినహాయింపు కాదని వైసీపీ నేతలు సర్ది చెప్పుకునే ప్రయత్నం చేసినా ప్రజల్లోకి ఆ సందేశం వెళ్లడం ఆలస్యమైంది. ఈ లోపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజలకు టిడిపి చేరువైంది -వైసీపీని ముంచింది వాలంటీర్లేనంటోన్న వైసీపీ నేత జగన్ ఓటమిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా కీలక పాత్ర పోషించింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. గట్టిగా చెప్పాలంటే సార్వత్రిక ఎన్నికలకు ముందు ఏ రాష్ట్రం కూడా ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు లాగా అమలు చేయడం కాదు కదా... దాని ఊసే ఎత్తడానికి ఇష్టపడలేదు. ఎన్నికల్లో ఈ యాక్ట్ తమ పార్టీకి డ్యామేజ్ చేస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆ యాక్ట్ ఊసెత్తలేదు. కానీ, ఏపీలో మాత్రం ఈ చట్టం ప్రజలకు మేలు చేస్తుంది అని, తమ పార్టీకి మైలేజ్ ఇస్తుంది అని నమ్మిన జగన్ దానిని శ్రీకాకుళంలో పైలెట్ ప్రాజెక్టులాగా అమలు చేశారు

దీంతో, వివాదాస్పద స్థలాలు భూములు, పొలాలను జగన్ లాగేసుకుంటారని, అందుకే వైసిపికి ఓటు వేయొద్దని టిడిపి చేసిన ప్రచారం జనంలోకి బాగా దూసుకువెళ్ళింది. దాంతోపాటు, ఏపీలోని పట్టాదారు పాసు పుస్తకాలపై సీఎం జగన్ తన ఫోటో వేసుకోవడంతో ప్రజలు తమ పాసు పుస్తకాలపై జగన్ ఫోటో ఉండడం ఏమిటి అన్న అసంతృప్తికి గురయ్యారు. రేపు ఈ యాక్ట్ అమల్లోకి వస్తే నిజంగానే జగన్ తమ భూములు లాగేసుకుంటారని మెజారిటీ ప్రజలు భావించారు. ఈ యాక్ట్ ప్రకారం కేవలం తమకు జిరాక్స్ కాపీలు మాత్రమే ఇస్తారని, ఒరిజినల్ డాక్యుమెంట్లు ప్రభుత్వం దగ్గరే ఉంచుకుంటారు అన్న ప్రచారం కూడా జనాలను కలవరపాటుకు గురి చేసింది. అయితే, ఇందులో వాస్తవం, అవాస్తవం ఏమిటి అన్నది పక్కన పెడితే ఈ యాక్ట్ వల్ల జనం భూములు జగన్ జేబులోకి వెళ్తాయి అన్న ప్రచారం చేయడంలో టీడీపీ సక్సెస్ అయింది. వైసీపీ కళ్ళు తెరిచి టీడీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేలోపే డ్యామేజ్ జరిగిపోయింది. వైసిపి ప్రభుత్వం నుంచి భారీగా లబ్ది పొందిన లబ్ధిదారులతో పాటు తటస్థులు కూడా ఈ యాక్ట్ గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. భూమి, పొలం, స్థలం అనేది ఒక ఎమోషన్ గా సెంటిమెంట్ గా భావించే తెలుగు ప్రజలు తమకు నష్టం జరుగుతుందనుకొని వైసీపీని ఓడించాలని ఫిక్స్ అయ్యారని ఫలితాలు నిరూపిస్తున్నాయి.

## చంద్రబాబు కేబినెట్లో ఎవరికి ఛాన్స్ దక్కేనో..!

(మొదటి పేజీ తరువాయి)

రికార్డు స్థాయిలో విజయ దుందుభి మోగించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, చంద్రబాబు క్యాబినెట్ లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఎవరెవరికి మంత్రి పదవులు దక్కబోతున్నాయి అన్న విషయంపై జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ సాగుతోంది. దీనిపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఈసారి ఉమ్మడి గుంటూరు జిల్లాలో తొలిసారిగా ఎమ్మెల్యేలుగా అసెంబ్లీకి ఎన్నికైన వారిలో 8 మంది కొత్తవారు ఉన్నారు. వీరిలో పల్నాడు జిల్లా మాచర్ల నుంచి జూలకంటి బ్రహ్మారెడ్డి, పెదకూరపాడు నుంచి భాష్యం ప్రవీణ్, నరసరావుపేట నుంచి చదలవాడ అరవింద బాబు,గుంటూరు జిల్లా లో గుంటూరు తూర్పు నుంచి నసీర్ అహమ్మద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి గల్లా మాధవి, మంగళగిరి నుంచి నారా లోకేష్, ప్రత్తిపాడు నుంచి రామాంజనేయులు బాపట్ల జిల్లా లో బాపట్ల నుంచి వేగేష్ నరేంద్ర వర్మ తదితరులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో . సీనియర్, జూనియర్ ఎమ్మెల్యేలను పరిగణలోకి తీసుకొని మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని టీడీపీలో సీనియర్ నేతలు మొదలు జూనియర్ నేతల వరకు అందరూ మంత్రి పదవి రేసులో ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. కేబినెట్ బెర్త్ కోసం ఇప్పటికే కొంతమంది తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థులు చంద్రబాబు , లోకేష్ లతో టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఆర్రెడీ మంత్రివర్గంలో ఎవరికి చోటు కల్పించాలి అన్న విషయంపై చంద్రబాబు క్లారిటీగా ఉన్నారని, రఫ్ గా ఓ లిస్ట్ కూడా ప్రిపేర్ అయిందని టాక్ వినిపిస్తోంది.. సీనియర్లకు చెక్ పెట్టి కొత్తవారికి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొత్త వారికే కనుక అవకాశం కల్పించే వీలుంటే ముస్లిం మైనార్టీ కోటాలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కు చోటు దక్కే అవకాశం ఉండవచ్చని ఆయన వర్గీయులు భావిస్తున్నారు. ఇక జనసేన పార్టీలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తర్వాత నెంబర్-2 స్థానంలో ఉన్న తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ కు జనసేన కోటాలో మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని జనసేన పార్టీ నేతలు భావిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 2009లో నాదెండ్ల మనోహర్ స్పీకర్ గా పనిచేసిన అనుభవం కూడా ఉంది. ఇదే ఉండగా తెలుగుదేశం పార్టీ అధినేత కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మరోలా ఉన్నట్లు సీనియర్ నేతలు చెబుతున్నారు. పార్టీలోకి కొత్త రక్తాన్ని ఎక్కించాలని, కూటమి ప్రభుత్వం నేతృత్వంలో చురుగ్గా పనిచేసేలా మెజారిటీ సంఖ్యలో యువకులతో కూడిన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయబోతున్నారని పలువురు తెదేపా నేతలు చెబుతున్నారు.. విజన్ 2047 నినాదంతో ముందుకు పోతున్న చంద్రబాబు మరో రెండు దశాబ్దాల పాటు టిడిపిని గెలుపు బాటలో నడిపించే మంత్రివర్గ కూర్పు కోసం చూస్తున్నారని తెలుస్తోంది. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లాలో గెలుపొందిన తెదేపా నేతల్లో సీనియర్ ఎమ్మెల్యేలు చాలామంది కొత్తగా తెదేపాలో చేరిన కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి నుండి మంత్రి అంబటి రాంబాబు పై విజయం సాధించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో. పలువురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేసిన అనుభవం కన్నాకు ఉంది. ఈ తరుణంలో ఆయన కూడా పల్నాడు జిల్లా నుంచి మంత్రివర్గ రేసులో ఉన్నట్టు ఇక సీనియర్ వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మంత్రివర్గం రేస్.లో ఉండి, ఎవరి ప్రయత్నాలు వాళ్ళు చేసుకుంటున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలో ఉన్న ఊహాగానాలు నిజమైతే ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు మంత్రివర్గంలో అవకాశం దక్కడం ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి. జనసేన తెనాలి స్థానాన్ని గెలుచు ఉంది. దీంతో ఆ పార్టీకి కూడా మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉందని తెలుస్తుంది. తెనాలి నుంచి నుంచి గెలిచిన నాదెండ్ల మనోహర్ కు క్యాబినెట్లో బెర్త్ దక్కే ఛాన్సులు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీలో గెలుపొందిన పలువురు సీనియర్ నాయకులలో ఎవరికి ఛాన్స్ దక్కుతుందో వేచి చూడాల్సిందే.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన నసీర్ అహ్మద్ జైన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎండి మున్ను గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వక ంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా మున్ను మాట్లాడుతూ గుంటూరు తూర్పు నుంచి 31,962 ఓట్ల



విజయంతో సాధించడం ఎంతో అభినంద విషయమని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను అభినందించారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇంత భారీ మెజార్టీ ఇచ్చిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నగరానికి అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

## రైతులను ముంచిన శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్..

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదానికి గురై రోజులు గడుసున్నప్పటికీ రైతులకు నష్టపరిహారం అందించకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం రైతులతో సంప్రదింపులు జరుపక, కాలయాపన చేస్తూ స్టోరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పసుపు ధర 15 వేల రూపాయలు పైబడి పలుకుతుండగా ఈ ధర ప్రకారం యాజమాన్యం నష్టపోయిన పసుపు రైతులకు నష్టపరిహారం అందించుతుం దో? లేదో ?నం.టూ పసుపు రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల అకౌంట్లోకీ ఇన్సూరెన్స్. డబ్బులను కోల్డ్ స్టోరేజ్ యజమాని చెల్లించే విధంగా అగ్రిమెంట్ చేయించే విధంగా శ్రద్ధ తీసుకోవాలని కోరుచున్నారు. లేదా ప్రభుత్వం శ్రద్ధ చూపించి స్థిరీకరణ నిధి నుండి గాని ప్రకృతి విపత్తుల సహాయ నిధి నుండి గాని రైతులకు సహాయం అందించి రైతన్నలను ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు. అయితే కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం మాత్రం రైతులకు ఇన్సూరెన్స్ బాండ్లు రెన్యువల్ చేయలేదంటూ లబోదిబోమంటున్నారు. గత పది సంవత్సరాల పై నుండి కోల్డ్ స్టోరేజీలో కుదువ. పెట్టుకున్న రైతులు పలువురు ఉన్నారని ఆ రైతులకు ఇంతవరకు ఇన్సూరెన్స్ చేశారా లేదా అనేది యాజమాన్యం నోరు తెరవడం లేదని ఆవేదన చెందుతున్నారు . కాగా రైతులు వద్ద నుండి ప్రతి ఏడాది శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో కుదువబెట్టిన బస్తాలకి ప్రతి ఏడాది ఇన్సూరెన్స్ కింద డబ్బు.ను వసూలు చేస్తున్నారని కానీ బాండ్లు మాత్రం రెన్యువల్ చేసి ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు. కోల్డ్ స్టోరేజీలో పసుపుతో పోటు కూడా అపరాలు, మిర్చి, మినుము, చింతపండు, బెల్లంను రైతులతో పాటు వ్యాపారస్తులు కూడా కుదు వపెట్టార నే వాదన బలంగా వినపడుతుంది. ప్రమాదంలో నష్టపోయిన రైతంగమునకు ఏ విధంగా నష్టపరిహారం అందిస్తార నేది రైతులకు ప్రశ్నార్ధకరంగా మిగిలింది. ప్రమాదంలో నష్టపోయిన !రైతులకు నష్టపరిహారం అందుతుందా! లేదో? అనే విషయంలో రైతులు డైల మా లో ఉన్నారు. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుందని బాహాటంగానే రైతుల నుంచి విన వస్తుంది. ప్రమాదానికి ముందుగానే కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం పసుపును దాటవేశారని రైతులు తమ సరుకును చూపించమని స్టోరేజీకి వస్తే ముఠా కార్మికులు లేరని, లిఫ్ట్ పనిచేయడం లేదని పలు సాకులు చెప్పి రైతులను పంపించి వేసి ,రాత్రికి రాత్రుల్లే పసుపును తరలించార నే వాదనను రైతులు వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరల ప్రకారం అమ్ముకునేందుకు కోల్డ్ స్టోరేజీ యజమాన్యం వద్దకు వెళ్లిన రైతులకు పలు సాకులతో రైతులను బయటకు పంపించి వేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఠా కార్మికులు లేరని లిఫ్ట్ పనిచేయడం లేదని రైతులను పగలు పంపించవేయటం రాత్రిపూట పసుపును తరలించారనే వాదన బలంగా వినబడుతుంది .ఏది ఏమైనా పూర్తిస్థాయిలో నష్టపోయిన రైతాంగమునకు ఆదుకునే విషయంలో శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ నోరు విప్పడం లేదంటూ నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మారిన ప్రభుత్వం శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్. యాజమాన్యంపై చట్టబద్ధమైనచర్యలు తీసుకుని నష్టపోయిన రైతాంగమును ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందంటూ రైతులు నూతన ప్రభుత్వాన్ని పదేపదే కోరుకుంటున్నారు.

## వృద్ధ కళాకారులకు సత్కారం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సాంస్కృతిక బంధ సారిపల్లి కొండలరావు 84వ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం యువకళావాహిని ఆధ్వర్యంలో వృద్ధ కళాకారులకు నగదు పురస్కార ప్రధాన సభ జరిగింది. సభకు సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. అతిథులుగా స్టేట్ ట్యాక్స్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్. వేణుగోపాలరావు, కస్టమ్స్ అండ్ సెంట్రల్ జి.యస్.టి. సూపరింటెండెంట్ గాదె శ్రీనివాసరెడ్డి, రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, పట్టాభి కళాపీఠం అధ్యక్షులు తూములూరి రాజేంద్రప్రసాద్, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, విద్యావేత్త కళాపోషకులు నూతలపాటి తిరుపతయ్య, సంస్థ ప్రధాన కార్యదర్శి జ. మల్లికార్జునరావు తదితరులు పాల్గొని రంగస్థల నటులు వరికూటి శివప్రసాద్, జానా రామయ్య, అమ్మని విజయలక్ష్మి, గాయకుడు స్టాలిన్‌బాబు, సంగీత విద్వాంసులు షేక్. సైదులు, రామ్మోహన్ లను నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం కావూరి సత్యనారాయణ రచనకు, ఏపూరి హరిబాబు దర్శకత్వం వహించిన అమరావతి అర్ట్స్ వారు ప్రదర్శించిన అమృతహస్తం నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో కావూరి సత్యనారాయణ, సరిత, హరిబాబు, మాధవి, గోపాల్‌రెడ్డి నటించారు.

# ప్రజలకు చారిత్రక విజయాన్నందించారు

## పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



**పొన్నూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి సునామీకి వైకాపా తుడిచి పెట్టుకు పోయిందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక ధూళి పాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ కళ్యాణమండపం నందు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా మన్నారు.పొన్నూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా మనీ పేర్కొన్నారు. దోపిడీలు, దౌర్జన్యాలను సహించే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిక్షాలపై కేసులు పెట్టించి బెదిరించినా, నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ద్వారా టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ఆత్మస్థై ర్యాన్ని నింపారని.. అలాగే తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంగా జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తానని ప్రకటించిన రోజే రాష్ట్రంలో వైసీపీ భూస్థాపిత మైందని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రజలకు టీడీపీ-జనసేన-బీజేపీ గొప్ప విజయాన్నందించారని.. వైసీపీ నిరంకుశ పాలనను తరిమికొట్టాలనే సంకల్పంతో.. పోలింగ్ రోజున సరైన సౌకర్యాలు లేకపోయినా గంటల తరబడి క్యూలోనిలబడి ఓట్లు వేసి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారని కొనియాడారు. పొన్నూరు నియోజకవర్గంలో టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థిగా నాకు దాదాపు 33వేల ఓట్ల మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని.. ఈ సందర్భంగా టీడీపీ-జనసేన-బీజేపీ నాయకు లందరికీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ హయాంలో పొన్నూరులో అభివృద్ధి పేరుతో సాగించిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని.. అలాగే దేవాలయాల ఆస్తులు కొట్టేసేందుకు తెచ్చిన చీకటి జీవోలను రద్దు చేస్తామని ప్రకటించారు. అలాగే మన నియోజకవర్గంలో గ్రావెల్ తవ్వకాలను ప్రొత్సహించేది లేదని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. శేకూరు వంటి గ్రామాల్లో ఒక్క తట్ట గ్రావెల్ తవ్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటికీ అధికారంలో ఉన్నామన్న అహంభావంతో ఉంటే ఇకనైనా వాటిని వదిలిపెట్టాలని ఆయన సూచించారు. రాజకీయ కక్ష సాధింపులను తాము ప్రోత్సహించ మని.. అలాగని విద్వేషాలు రెచ్చకొట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇకపై పొన్నూరులో గంజాయి, పేకాట, జూదం వంటివి కనిపించడానికి వీల్లేదని.. ఇకపై అలాంటి చోటు చేసుకుంటే పోలీసులే బాధ్యత వహించాలని.. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలపై అవసరమైతే సీఐడీ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మన నియోజకవర్గంలో సాగించిన మాఫియాలను తరిమి కొట్టడంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. నా తండ్రి ఓడిపోయిన సందర్భంలోనూ నియోజకవర్గంలోనే ఉన్నారని.. తాను కూడా గత 5 ఏళ్లలో ప్రజల కోసమే నిలబడ్డానన్నారు. అధికారం కోల్పోయినా పొన్నూరు ప్రజల మధ్యనే ఉన్నానని.. తనను అరెస్ట్ చేసినా, పోలీసులను ప్రయోగించినా, 32రోజుల పాటు జైలులో ఉన్నా తట్టుకొని నిలబడ్డామంటే అధి కార్యకర్తల స్ఫూర్తితోనే అని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో మా ఫిర్యాదులు పట్టించుకోకుండా వైసీపీకి సహకరించిన అధికారులకు బుద్ధిచెప్తామని.. ఏకపక్షంగా వ్యవహ రించిన పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో నారా లోకేష్ చరిత్రను సృష్టించారు

- నారా లోకేష్‌కు అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
- సమిష్టి కృషితో ఇంత ఘనవిజయాన్ని సాధించాం
- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే నారా లోకేష్ లక్ష్యం
- నారా లోకేష్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తారు
- నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్**

మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ 91,447 ఓట్ల మెజార్టీతో సరికొత్త చరిత్రను సృష్టించారని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గానికి చెందిన మూడు పార్టీల నాయకులు మీడియా సమావేశం నిర్వహించి సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా లోకేష్ ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ఇంత ఘనవిజయాన్ని సాధించామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చరిత్రనే తిరగరాసిందన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఎన్డీయేతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుర్తించి ప్రజలు ఓట్లు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసం అరాచకం తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. అందుకే జగన్ ప్రతి పక్ష హోదాను కూడా కోల్పోయారని అన్నారు. మంగళగిరి నియోజక వర్గానికి నారా లోకేష్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తారని చెప్పారు. అమరావతిలో రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తిచేసి తీరతామని స్పష్టం చేశారు. నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచికి చెడుకి జరిగిన యుద్ధంలో ప్రజలు మంచి వైపు నిలబడ్డారన్నారు. రాష్ట్ర చరిత్రలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లలో అఖండ విజయం సాధించడం ఒక రికార్డు అని అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,



సిబ్బంది, పోలీసులు, జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఓటు వేశారన్నారు. జగన్ ఐదేళ్ల పాలన అంతా అక్రమాలు, అన్యాయాలు దౌర్జన్యాలు, భూకబ్జాలతో సాగించి పరిపాలనను గాలికివదిలేశారన్నారు. జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడంతోనే భారీగా ఓడిపోవాల్సి వచ్చిందని చెప్పారు. నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని భారతదేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ తుగ్లక్ పాలనలో ప్రజలు విసుగుచెందారని, అందుకే తగిన గుణపాఠం చెప్పారన్నారు. 151 సీట్లు ప్రజలు ఇస్తే సీఎంగా జగన్ పాలన చేయలేకపోయారన్నారు. రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శిం చారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఆగిపోయిన అభివృద్ధి పనులు అన్నింటినీ చంద్రబాబు నాయుడు కొనసాగిస్తారన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గ్రహించిన ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ (చిన్న), మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రు శ్రీనివాసరావు, శ్రీమతి ఆకులు జయసత్య, శ్రీమతి వింజమూరి ఆశాబాల, పోలుమెట్ల ప్రేమ్ కుమార్, గాదే పిచ్చిరెడ్డి, మంగళగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు కూరపాటి మురళి రాజు ఊట్ల శ్రీమన్నారాయణ, అన్నం నాగబాబు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇబ్రహీం, అమరావతి జేఏసీ నాయకుడు ఆకుల ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గోసాల రాఘవ, కటారి అప్పారావు, షేక్ సుభాని (గల్ఫ్ ), జూట్రు ఏడుకొండలు, రంగిశెట్టి పెద్దబ్బాయి, టీడీపీ, జనసేన బీజేపీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనారిటీల మద్దతు టీడీపీకి ఏకపక్షం




- ఫరూక్ షిబ్లీ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు
- మాజీ సీయం జగన్ కంచు కోటలు సైతం బద్దలు
- ఎన్.డి.ఏ. కూటమితో జతకట్టారని జగన్ మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన ముస్లిం సమాజం
- ఏ కూటమితో ఉన్నా చంద్రబాబు లౌకికవాదాన్ని నమ్మిన రాష్ట్ర ముస్లిం మైనారిటీలు

విజయవాడ, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక సునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోయిందని, అందులో ముఖ్యంగా ముస్లింలంతా నా వెంట ఉన్నారని డబ్బా కొట్టుకునే జగన్ ను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలు మరి ముఖ్యంగా రాయలసీమ ముస్లింలు నేడు తెలుగుదేశం పార్టీ బీజేపీతో కలిసి ఉన్నా ఏకపక్షంగా చంద్రబాబుపై నమ్మకంతో టీడీపీకే పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ యన్.డి.ఏ. కూటమితో ఉందని, చంద్రబాబు ముస్లింల వ్యతిరేకి అని దుష్ప్రచారం చేసినా, రాష్ట్ర ముస్లిం పజానీకం చంద్రబాబు ఏ కూటమితో జతకట్టినా ఆ కూటమి లౌకిక కూటమిగా మారుతుందని, 2014లో కూడా బీజేపీతో ఉన్నప్పుడు ముస్లింలకు ఎటువంటి నష్టం జరగలేదని, భవిష్యత్తులో కూడా జరుగదనే నమ్మకంతో, టీడీపీకి ఏకపక్షంగా మద్దతు తెలిపారని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూక్ షబ్లీ విజయవాడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జగన్ ప్రభుత్వ అరాచకాలపై వైఫల్యాలపై ధ్వజమెత్తా మాజీ సీయం ఎప్పుడు నా ముస్లింలు, నా ముస్లింలు అని చెప్పే 2019లో ముస్లిం మైనారిటీ ఓట్లను గంపగుత్తుగా వేయించుకొని గద్దెనెక్కిన తరువాత ముస్లింల సంక్షేమాన్ని విస్మరించి, రాష్ట్రంలో ముస్లిం సమాజంపై వైకాపా నాయకుల వేధింపులు, అత్యాచారాలు, ప్రశ్నిస్తే హత్యలు చేయడం, వాటిపై ఏనాడూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ నోరెత్తిన పాపాన పోలేదని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూక్ షబ్లీ విజయవాడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం నుండి ముస్లింల మాన, ప్రాణాలకు భరోసా లేకుండా పోయింది. నంద్యాల అబ్దుల్ సలాం ఆత్మహత్య, హాజీరా అత్యాచారం, హత్య ఘటన, పలమనేరు మిస్బా ఉదంతం, డాక్టర్ సుధాకర్ ఉదంతం, అదేవిధంగా అనంత బాబు ఘటన, చాగల మర్రి అక్బర్ ఘటనలు ఇలాంటి వేధింపులు ముస్లింలపై జరిగితే ఖండించకపోగా, ఏనాడూ నోరుకూడా మెదపలేదు. మరీ ముఖ్యంగా ఈ వేధింపులపై ప్రశ్నిస్తున్న నాపై హత్యాయత్నం కేసు నమోదుచేసి ప్రశ్నించే గొంతుకను అణగద్రోక్కాలని ఎన్ని ఆక్రమకేసులు పెట్టారో రాష్ట్ర ప్రజలంతా చూశారు. జగన్ ప్రభుత్వం ఎలాంటి ఒత్తిళ్లకు లెక్కచేయకుండా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలపై జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడూ ఎండగడుతూ ముస్లిం సమాజాన్ని ఉత్తేజపరుస్తోంది. ముస్లిం మైనారిటీలకు దుల్హన్ పథకం, మైనారిటీ కార్పొరేషన్ ను నిర్వీర్యం, ముస్లిం విదేశీ విద్య, వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటుపై న్యాయపోరాటం కేవలం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితికే సాధ్యమైందని పేర్కొన్నారు. ముస్లింల ఓట్లతో గద్దెనెక్కి ముస్లింలను తీవ్ర మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి మైనారిటీల సత్తాను చాటాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని ముస్లిం సంఘాలను ఏకతాటిపై తేవడం, ముస్లిం సంఘాలన్ని తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సఫలీకృతం అయ్యిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయకత్వం పట్ల ముస్లిం సమాజం ఏమేరకు నమ్మకం ఉంచిందో శాసనసభ్యులుగా అవకాశం ఇచ్చిన ముగ్గురికి సీనియర్ నాయకులు యన్.యం.డీ ఫారూఖ్, షాజహాన్, మహమ్మద్ నసీర్ లు గెలిపిస్తూ వైఎస్ఆర్సీపీ ప్రకటించిన ఏడు గురు ముస్లిం అభ్యర్థులను తిరస్కరిస్తూ వెలువడిన ఫలితాలే నిదర్శనం. తెలుగుదేశం పార్టీకి మద్ధతు తెలిపిన జమియత్ ఉలమా ఏ హింద్, తంజీమే ముఫ్తీయాన్, అల్ ఇండియా ఇమామ్ కౌన్సిల్, ఉలేమా కౌన్సిల్, సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, అన్నీ ముస్లిం సంఘాలకు ఫారూఖ్ షబ్లీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి జామాల్, మోయిన్, అక్రం, ఆల్ ఇండియా ఉలేమా కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు ముఫ్తీ మొహమ్మద్ ఫారూఖ్ %వీనూా% విజయవాడ కమిటీ సభ్యులు బాబు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ ని కలిసిన యరపతినేని



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల నియోజకవర్గ ఎమ్మె ల్యే యరపతినేని శ్రీనివాస రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎన్నికల సరళి అనంతరం జరిగిన పరిస్థితులు గురించి యరపతినేని నారా లోకేష్ కు వివరించారు. నా మీద నమ్మకం పెట్టుకొని సార్వత్రిక ఎన్నికలకు గురజాల నియోజ కవర్గంలో నన్ను నిలబడమని నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానికుండా ప్రజల అండదండలతో అత్యధిక మెజారిటీతో గెలిపించారు. మేమందరం జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు కి గురజాల గడ్డ మీద టిడిపి జెండా ఎగురవేసి కానుకగా ఇచ్చామని తెలిపారు.

## ఎమ్మెల్యే కన్నాను కలిసిన కెయన్ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన టిడిపి, జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను కె.యన్.ఆర్ విద్యా సంస్థల డైరెక్టర్ కోనేటి నరసింహారావు,దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఛైర్మన్ గరికపాటి శంకర్రావు కూడా కన్నా లక్ష్మీనారాయణను కలిసి అభినందనలు తెలిపారు.సత్తెనపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన లక్ష్మీనారాయణ గతంలో వివిధ శాఖలకు మంత్రిగా చేసిన అనుభవంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు.తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన వారికి కన్నా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎందుకు ఓడాం...

- వైసీపీలో అంతర్మధనం
- వైసిపి నేతలతో సమావేశం నిర్వహించిన జగన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జూన్ 4న ఓడిన తరువాత సాయంత్రం మీడియా ముందుకు వచ్చి జగన్ కళ్ళనీళ్ళ పర్యంతం అయ్యావైసీపీ రాజకీయ చరిత్రలో ఏ పార్టీ ఓడనంతగా ఘోరాతి ఘోరంగా ఓడింది. జగన్ అధికారంలోకి రావడం ఒక హిస్టరీ అయితే ఆయన ఓటమి కూడా అలాంటి హిస్టరీనే క్రియేట్ చేసింది. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ కి జనాలు గిర్రున అయిదేళ్ళు తిరిగేసరికల్లా మధ్యలో అయిదు తీసేసి 11 మాత్రమే ఇచ్చారు అని సోషల్ మీడియాలో ట్రోల్స్ ఒక్క లెక్కన సాగుతున్నారు. ఇదిలా ఉంటే జూన్ 4న ఓడిన తరువాత సాయంత్రం మీడియా ముందుకు వచ్చి జగన్ కళ్ళనీళ్ళ పర్యంతం అయ్యారు. ఆ తరువాత మధ్యలో ఒక్క రోజు గడిచింది. వైసీపీ నుంచి పెద్దగా ఏమీ అప్డేట్స్ లేవు. అయితే అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు గ్రామాలలో వైసీపీని టార్గెట్ చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారు అంతా ఇపుడు టార్గెట్ అయిపోయారు. వారి మీద దాడులు జరుగుతున్నాయి. దాంతో జగన్ నాయకత్వంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఓడిన తరువాత జగన్ నాయకత్వంలో తొలిసారిగా వైసీపీ సమావేశం అయింది. ఈ సమావేశం కంటే ముందే జగన్ మా వాళ్ళను టీడీపీ కూటమి నేతలు వేధిస్తున్నారు. దాడులు చేస్తున్నారు, రక్షించండి అంటూ గవర్నర్ ని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారు. తాము వైసీపీ క్యాడర్ కి అండగా ఉంటామని ఆయన చెప్పారు. ఆ తరువాత పార్టీ ఘోర ఓటమి మీద జరిగిన సమీక్షలో వైసీపీకి చెందిన కీలక నేతలు పాల్గొన్నారు..వైసీపీ తరఫున గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలతో పాటు ఓడిన నేతలు కూడా హాజరయ్యారు. అలాగే, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్ వంటి వారు కూడా ఈ సమావేశానికి హాజరై ఓటమికి గల కారణాలను ఈ సమావేశంలో చర్చించారు. ఇదిలా ఉంటే పార్టీకి ఎన్నడూ లేని విధంగా దారుణమైన ఓటమి కలగడానికి కారణాలు కూడా ఈ సమావేశంలో చర్చించారు. వైసీపీకి ఎన్నడూ లేని విధంగా ఓట్లు తగ్గడం మీద కూడా చర్చ సాగింది. వైసీపీకి నూటికి తొంబై శాతం ఓట్లు ఉన్న గ్రామాలు అన్నీ కూడా ఈసారి టీడీపీ కూటమి వైపు టర్న్ కావడం పట్ల కూడా సమీక్ష చేశారు. అంతే కాదు వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా ఉన్న రాయలసీమలో ఎందుకు పార్టీ ఓటమి పాలు అయింది అన్నది కూడా చర్చించారు అని భోగట్టా. ఏది ఏమైనా షాక్ లో ఉన్న వైసీపీకి ఈ ఫలితాల సమీక్షలో కూడా ఏ ఏ అంశాలు ప్రభావితం చేశాయో ఒక పట్టాన బాధపడడం లేదు అని అంటున్నారు.

# ప్రతికార దాడులను అరికట్టాలన్న పీడీఎం




పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లాలో ప్రతీకార దాడులు అరికట్టాలి.జిల్లాలో తరచూ షాపులు బందు పెట్టే విధానాన్ని అరికట్టాలి. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజా సంఘాలు విజ్ఞప్తి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లాలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని జిల్లాలో ప్రజా జీవనానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పాటు చేశారు. దీనివలన చిరు వ్యాపారులు, కూలీలు, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు పదే పదే 144 సెక్షన్ల పేరుతో షాపులు మూయించడం వలన, ఒక రకమైనటువంటి కర్ఫ్యూ పరిస్థితులు పల్నాడు జిల్లాలో నెలకొన్నాయి. ఎన్నికలు జరిగి, ఫలితాలు వచ్చినా, చిన్న చిన్న చెదురు మదురు సంఘటనలు జరుగుతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం దీనిని అదుపు చేయాలి, కానీ తరచూ పల్నాడు జిల్లాలో షాపులు బంద్ లు చేస్తే సాధారణ ప్రజలు బ్రతకడం కష్టమవుతుంది,కొత్తగా అధికారం చేపట్టబోతున్న ప్రజా ప్రతినిధులు ప్రజల్ని దృష్టిలో పెట్టుకొని ప్రతీకార దాడులు నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజా జీవనానికి ఆటంకం లేకుండా చూడాలని, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు, అల్లర్లకు పాల్పడకుండా ప్రజల క్షేమాన్ని కోరి శాంతి యుతంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామనీ పిడీఎం రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాసరావు, ఎం సీపీఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు.

## పంపిణీకి సిద్ధంగా పాఠ్యపుస్తకాలు



నూజెండ్ల, మేజర్‌న్యూస్
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అవసరమైన పాఠ్య పుస్తకాలు మండలానికి చేరుకున్నాయి.నూతన(2024-25) విద్యా సంవత్సరంలో నూజెండ్ల మండలం నకు 1 నుండి 10 తరగతి 5108 విద్యార్థినీ విద్యార్థులకు విద్యా కానుక లో భాగంగా టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, బ్యాగ్, బెల్ట్ ,%oష్ట్రవశీ%, డిక్షనరీ మరియు యూనిఫాం రావలసి ఉన్నది. ఈ సంవత్సరం ఎన్నికల కోడ్ వలన కొంచెం ఆలస్యమైనది, ప్రస్తుతం టెక్ట్స్ బుక్స్ , బ్యాగ్స్ వచ్చి ఉన్నాయి, మిగిలినవి కూడా రాగానే , వెంటనే పాఠశాలలకు పంపించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర తెలియజేశారు.

## ఆదరణలో అన్నదానం




సత్తెనపల్లి ,మేజర్‌న్యూస్
అన్నదానం ఎంతో పవిత్రమైన కార్యక్రమని బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. గురువారం జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పట్టణములోని ఆదరణ అనాథ వృద్ధుల శరణాలయంలో పెదకూరపాడు మండలం బుచ్చియపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబ శివరావు మాట్లాడుతూ... తోటి వారికి సేవ చేయడంలో ముందుండే గుణం పూర్ణచంద్రరావుకు ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, జన చైతన్య సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో పూర్ణచంద్రరావు జన్మదిన సందర్భంగా మజ్జిగ పంపిణీని చలివేంద్రం వద్ద జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాకులు పాలడుగు శ్రీధర్ కొర్రపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు దుర్మరణం





విజయపురిసౌత్, మేజర్‌న్యూస్
మాచర్ల మండలం భైరవుని పాడు గ్రామం పవర్ గ్రిడ్ వద్ద ఈరోజు రాత్రి 7:30 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు చనిపోవడం జరిగింది. చనిపోయిన వ్యక్తి వివరాలు కుర్ర శ్రీను నాయక్ తండ్రి తోల్యా నాయక్, 34 సంవత్సరాలు, కులం: సుగాలి, మాచర్ల మండలం ఏడవ మైలు గ్రామానికి చెందిన వ్యక్తిగాను ఇతని ద్విచక్ర వాహనం బజాజ్ ప్లాటినా గా గుర్తించారు. చనిపోయిన రెండవ వ్యక్తి వాహనం బజాజ్ పల్సర్ (TS05FF 8935) గా గుర్తించారు ఈ వాహనం మీద ఉన్న వ్యక్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇతనిని గవర్నమెంట్ హాస్పిటల్ కు నందు తీసుకొని వెళ్లి చికిత్స చేయు చుండగా చనిపోయినాడు .వీరితో పాటు ఉన్న ఒక చిన్న అబ్బాయికి కూడా దెబ్బలు తగిలి మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాడు. విజయపురి సౌత్ ఎస్.ఐ పట్టాభి రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమం తెదేపా తోనే సాధ్యం

- శరవణ కోల్డ్ స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్ వట్టికూటి సైదారావు
- పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలిపిన సైదారావు



పెదకూరపాడు మేజర్ న్యూస్
ప్రజా కూటమికి పట్టాభిషేకం జరిగిందని, ఐదేళ్ల అరాచక పాలనను జనం ఓటుతో తరిమి తరిమి కొట్టారని...'పంకా' రెక్కలు విరిచి మూలన పెట్టార ని...భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిన అత్యంత కీలక తరుణంలో కూటమికే ప్రజలు కూటమి కి ఓటేశారని శరవణ కోల్డ్ స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్ వట్టికూటి సైదారావు అన్నారు... భాష్యం ప్రవీణ్ రికార్డు స్థాయిలో 21089 ఓట్లు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వగ్రామం లగడపాడు గ్రామంలో పోలేరమ్మ తల్లి ఆలయంలో మొక్కులు తీర్చుకొని కూష్మాండా బలి పూజ నిర్వహించారు... అనంతరం గుంటూరు క్యాంపు కార్యాలయంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రవాస భార తీయుడు వట్టి కోటి రామ సిద్ధార్థ లగడపాడు ముఖ్య నాయకులు నూతల పార్టీ అజయ్, జాస్తి వెంకయ్య చౌదరి, ఎంపరాల సురేష్ బాబులు వున్నారు.

# తోటి వారికి సేవ చేయడంలో ముందుండే వ్యక్తి పూర్ణచంద్రరావు







పెదకూరపాడు, మేజర్‌న్యూస్
తోటి వారికి సేవ చేయడంలో ముందుండే వ్యక్తి పూర్ణచంద్రరావు అని జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ఆర్ అండ్ బి రోడ్డు పక్క నిర్వహిస్తున్న తాగునీటి చలివేంద్రం వద్ద బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు జన్మదినము సందర్భంగా జనచైతన్య సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీని నిర్వహిం చారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ అందరి సహకారంతో సమాజానికి మెరుగని సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా మజ్జిగ దాత పరుచూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జన చైతన్య సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, నిర్వాహకులు కొర్రపాటి వెంకటేశ్వర్లు, పాలడుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో సంబరాలు



వినుకొండ, మేజర్‌న్యూస్
నియోజకవర్గం లో కూటమి విజయం సాధించిన సందర్భంగా నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ కొంజేటి నాగ శ్రీను రాయల్ చేతుల మీదుగా గురువారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి అధికారంలోకి రావడం ఎంతో ఆనంద దాయకమని ఎన్నో అభివృద్ధి పనుల్లో మేము భాగస్వాములైనందుకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తెదేపా విజయోత్సవాలు



సత్తెనపల్లి , మేజర్‌న్యూస్
అద్భుత విజయం అందుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు , శ్రేణులు ప్రతి గ్రామంలోనూ విజయో త్సవాలను భారీగా నిర్వహించుకుంటున్నారు. ము ప్పాళ్ళ మండలం ఇరుకుపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు భత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును ఆయన కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ శుక్రవారం నియోజవర్గానికి శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత కన్నా లక్ష్మీనారాయణ వస్తున్నారని ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు భారీ స్థాయిలో హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## గుర్తుతెలియని మహిళా రైలు క్రింద పడి మృతి

పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్
నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామ సమీపంలో రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నారు. మృదురాలి వయస్సు దాదాపు ( 55 ). ఎర్ర జాకెట్ పసుపు చీర ధరంచి ఉంది. మృతురాలిని పోస్ట్ మర్టంనిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఆమెను వారి కుటుంబ సభ్యులు కానీ యవరైనా గుర్తిస్తే. వినుకొండ రైల్వే పోలీస్ లను లేదా నరసరావుపేట రైల్వే Si. సుబ్బా రావు ని కానీ సంప్రదుంచగలరు.

# ఘనంగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జయంతి ఉత్సవాలు

పొన్నూరు, మేజర్‌న్యూస్

స్వాతంత్ర ఉద్యమానికి జమీందారు వ్యతిరేక పోరాటానికి నాయకత్వం అందించి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి తన సాయి శక్తుల కృషి చేసిన విశిష్ట వ్యక్తి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరే టి. రామారావు అన్నారు. కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 110 వజయంతి సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద రాజేశ్వరరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్య మండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంప నీ గోవిందరాజు అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఆరే టి మాట్లాడుతూ చల్లపల్లి రాజా భూములు భూ పోరాటం ద్వారా పేదలకు పెంచిన ఘనత రాజేశ్వరరావుకు దక్కుతుంద న్నారు .నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి10వేల యకరాలు పేదలకు పంపిణీ చేసిన ఘనత రాజేశ్వరరావు గారికి దక్కుతుంది అన్నారు .ప్రపంచంలో ఎవరికీ దక్కినటువంటి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు రాజేశ్వరరావు 1994వ సంవత్సరం ఆయనఆరోగ్యం బాగుండక ఆసుపత్రిలో చేరిన సందర్భములో మన దేశ ప్రధాని పి వీ.నరసిహరావు టి హైద రాబాదు లోని డాక్టర్లను రాజేశ్వరరావు ని బ్రతికించమని కోడిని సంఘటనలు రామారావు వివరించారు. రాజేశ్వరరావు ఆశయ సాధన నేటి యువత నడవవలసిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు, తాడిశెట్టి పాండురంగారావు వెంకటేశ్వర్లు రంగారావు, గౌస్ సుభాని దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రామాంజనేయులకు అభినందనలు తెలిపిన కార్పొరేటర్ పద్మావతి దంపతులు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు గోరంట్ల 47 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి, సూరిబాబు దంపతులు గురువారం ప్రతిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ను మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించటంతో ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## వేద పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్: స్థానిక మారుతీనగర్ మారుతీదేవాలయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఆర్షధర్మసమితి వేద, స్మార్త, సంస్కృత పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి తంగిరాల శ్రీనివాసరావు తెలిపారు. సెలవుల అనంతరం ఈ నెల 8 నుండి పాఠశాల పునః ప్రారంభమౌతుందని అన్నారు. పాఠ శాలలో చేరు విద్యార్థులు 10 సంవ త్సరములు పైబడి ఉపనయనం అయిన వారు తెలుగు స్పష్టంగా చదువుట, వ్రాయుట వచ్చిన వారు మాత్రమే పాఠశాల యందు వేదస్మార్త విద్యనభ్యసిం చుటకు అనుమతించబడుతుందన్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థుల కు ఉచిత భోజన వసతి కలదు అన్నారు. ఇతర వివరము లకు 9848872 729, 0863-2354285లో సంప్రదించాలన్నారు.

## పటాన్ హాబీబుల్లా ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన ధూళిపాళ్ల

పొన్నూరు, మేజర్‌న్యూస్

పొన్నూరు పట్టణంలోని 4వ వార్డుకు చెందిన ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ప్రియ శిష్యులు పఠాన్ హోబీబుల్లా ఖాన్ (బాబు) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న పొన్నూరు శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు బాబు గారి పార్థివ దేహన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచి తదుపరి జరిగిన అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## జీవీకి పలువురికి ప్రముకుల అభినందనలు

వినుకొండ, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గారిని మహానాడు ఎండి బోడేపూడి వెంకట సుబ్బారావు గురువారం గుంటూరులో జీవీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోడేపూడి సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి మంత్రివర్గంలో జీవి ఆంజనేయులు కు స్థానం కల్పించాలని కోరుకుంటున్నానన్నారు. సీనియర్ నేత వినుకొండ ప్రజల చిరకాలం అన్యాయం మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. వినుకొండ అభివృద్ధికి కృషి మరింత పెరిగే విధంగా మంత్రిగా అభివృద్ధి చేస్తారని అందుకే చంద్రబాబు నాయుడు గారు వినుకొండ అభివృద్ధి కీ ఆంజనేయులు గారికి మంత్రులు కల్పించాలని కోరారు ఆంజనేయులు గారితో పాటు ప్రముఖ విద్యావేత్త లావు రత్తయ్య గారు కూడా మర్యాదపూర్వకంగా కలిశారు వారితోపాటు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.



# విద్య, ఉద్యోగ సమాచారం



### TSPSC గ్రూప్-1 ప్రిలిమినరీ హాల్ టికెట్లు

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ tspsc.gov.in లో అందుబాటులోకి తీసుకు వచ్చింది. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 9న ప్రిలిమ్స్ పరీక్ష ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగనున్నది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులు స్వీకరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ కోసం దాదాపు 4.03లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు కేంద్రాల్లోకి అభ్యర్థుల్ని అనుమతిస్తారు. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తారు.

### జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ 'కీ'

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ప్రొవిజనల్ ఆన్సర్ కీ జూన్ 2న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ మద్రాస్) వెలువరించింది. ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ప్రశ్నపత్రంతో పాటు ప్రొవిజనల్ కీని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ నమోదు చేసి ఈ వివరాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్సర్ కీపై అభ్యంతరాలు లేవనెత్తడానికి జూన్ 3 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇచ్చారు. అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఫైనల్ ఆన్సర్‌కీ రూపొందించి, ఫలితాలు వెల్లడిస్తారు.

జూన్ 9వ తేదీన ఫలితాలు...

ఐఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు జూన్ 9వ తేదీన విడుదలవనున్నాయి. ఫలితాల ప్రకటన అనంతరం ఆల్ ఇండియా ర్యాంకులు క్యాటగెరీ వైజ్ వెబ్‌సైట్‌లో



అందుబాటులో ఉంచాతారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26వ తేదీన ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 మొత్తం రెండు సెషన్లలో రెండు పేపర్లకు పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల నుంచి 40 వేల మంది రాసి ఉంటారని అంచనా. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీలు, ఎన్ఐటీలలో అడ్మిషన్లు లభిస్తాయి.

### ఆర్జీయూకేటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

బాసర ఆర్జీయూకేటీలో 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. బాసరలోని ఆర్జీయూకేటీలో మొత్తం 1500 సీట్లున్నాయి. పదో తరగతిలో విద్యార్థులు సాధించిన జీపీఏ ఆధారంగా ఈ సీట్లు భర్తీచేస్తారు. ఈ ఏడాది దరఖాస్తు విధానాన్ని ఎస్సెస్సీ బోర్డు సర్వర్‌తో అనుసంధానించారు. దీంతో విద్యార్థి హాల్‌టికెట్ నెంబర్, పేరు వంటి వివరాలు నమోదు చేయగానే ఆటోమెటిక్‌గా ఇతర వివరాలు ప్రత్యక్షమవుతాయి.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.450, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.500 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి. వివరాల కోసం www.rgukt.ac. in వెబ్‌సైట్‌ను, 7416305245, 7416058245, 7416929245 హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

### ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల..

ఆంధ్రప్రదేశ్‌లో ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 44,447 మంది విద్యార్థులు ఐసెట్‌కు హాజరయ్యారు. ఇందులో 42,984 మంది అర్హత సాధించారు. 96.71శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### డీవైఈఓ కు 1:100 ఎంపిక చేయాలి...

ఏపీలో నిర్వహించిన డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్ష నుంచి మెయిన్స్‌కు ఒక పోస్టుకు 50 బదులు 100 మందిని ఎంపిక చేయాలని ఏపీపీఎస్సీకు వినతి పత్రం ఇచ్చారు.

### యూజీసీ నెట్ జూన్ 18న

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ నెట్ జూన్ 2024 పరీక్షను జూన్ 18న నిర్వహిస్తారు. పరీక్షకు 10 రోజుల ముందు అడ్మిట్ కార్డులు విడుదల చేస్తారు. మొత్తం 83 సబ్జెక్టులలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఓఎమ్మార్ ఆధారిత పరీక్ష (పెన్/ పేపర్)ను ఆఫ్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించనున్నారు.

రెండు షిఫ్టుల్లో పరీక్ష ఉంటుంది. 42 సబ్జెక్టులకు ఉదయం సెషన్‌లో పరీక్ష ఉంటుంది. మిగిలిన 41 సబ్జెక్టులకు మధ్యాహ్నం సెషన్‌లో పరీక్ష ఉంటుంది. ఉదయం సెషన్ 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. కాగా ఏటా ఈ పరీక్షను రెండు సార్లు నిర్వహిస్తుంటారు.

ఓఎమ్మార్ పద్ధతిలో పరీక్ష ఉంటుంది. పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మాత్రమే ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు ఉంటాయి. పేపర్ 2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు కేటాయించారు. పరీక్ష మొత్తం 3 గంటల వ్యవధి ఉంటుంది. తప్పు సమాధానాలకు నెగెటివ్ మార్కింగ్ ఉండదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అవార్డు, యూనిరర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు యూజీసీ నెట్ సర్టిఫికెట్ ఉపయోగ పడుతుంది.

# రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం ఎదురుచూస్తున్నారు

## వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ మేజర్‌న్యూస్: నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా మరోసారి చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం యావత్ రాష్ట్రం వేయికళ్లతో ఎదురు చూస్తోందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో వినుకొండ నుంచి శాసనసభ్యుడుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా జీవి ఆంజనేయులు, సతీమణి లీలావతి గురువారం ఉండవల్లి లోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, యువనేత లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారు ఇరువురు చంద్రబాబు, లోకేష్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. వినుకొండ నుండి మూడోసారి శాసనసభ్యునిగా విజయం సాధించిన జీవి ఆంజనేయులుని చంద్రబాబు, లోకేష్‌లు అభినం దించారు. మంగళగిరిలో అఖండ మెజార్టీతో గెలుపొం దిన లోకేష్‌ను జీవి ప్రత్యేకంగా అభినంధనలు తెలియ జేసారు. అనంతరం జీవి మాట్లాడుతూ మార్పుకోసం కసిగా ఓట్లు వేసిన ప్రజలంతా విజనరీ చంద్రబాబు ఎప్పుడెప్పుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారా,యువగళం పాదయాత్రలో పార్టీ విజయానికి



గెలుపుబాటలు పరిచిన యువనేత లోకేష్ పాత్ర ఎలాంటి ఉండబోతోంది, జరిగిన అరాచకాలు, అన్యాయాల్ని ఎప్పుడు చక్కదిద్దుతారా అని ప్రజలంతా నిరీక్షిస్తున్నారన్నా రన్నారు. ప్రజలు ఈడ్చికొట్టినా ఇప్పటికీ వైకాపా నాయకులు,వారి అధ్యక్షుడు జగన్‌రెడ్డి నిజాయతీగా ఆత్మపరిశీలన చేసుకోకుండా తిరిగి ప్రజలపై నిందలు వేయాలని చూస్తుండడం దివాళకోరుతనానికి నిదర్శనమ న్నారు.కనీసం ప్రతిపక్ష పార్టీ హెూదాకు నోచుకోకుండా మూడవ స్థానానికే పరిమితమైన నేపథ్యంలోనైనా వైకాపా వాళ్ల కళ్లు నేలకు దిగితే మంచిదన్నారు.కొత్తప్రభుత్వం కొలువుదీరాక పోలవరం, అమరావతి నిర్మాణం, పరి శ్రమలు, పెట్టుబడులకు ఆహ్వానంతో పాటు అయిదేళ్లుగా జరిగిన దుర్మార్గాలన్నింటినీ ఆధారాలతో సహా బయట పెట్టి చట్టప్రకారమే వైకాపా దొంగలముఠా అందరిపై చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.దానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ వద్ద రెడ్‌బుక్‌లో ఇప్పటికే వివరాలన్నీ సిద్ధంగా ఉన్నాయ న్నారు. తప్పు చేయని వాళ్లను ఇబ్బంది పెట్టేది లేదు,తప్పు చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని ఇప్పటికే లోకేష్ కూడా ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఆదశగా జూన్ 12న చంద్రబాబు ప్రమాణ స్వీకారం కోసం ప్రజలందరిలో పాటు,తాము తెలుగు దేశం నాయకులు,శ్రేణులంతా ఎదురుచూస్తున్నామన్ని అన్నారు.

## రామకృష్ణ పరామర్శించిన జిల్లా బిజెపి అధ్యక్షుడు



నరసరావుపేట మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా జైల్లో (కారాగారం) ఉన్న పల్నాడు జిల్లా నర్సరావుపేట అసెంబ్లీ బిజెపి కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణని జిల్లా బిజెపి అధ్యక్షులు, జిల్లా బిజెపి ఇంచార్జ్ కొక్కెర శ్రీనివాస్ యాదవ్ కారాగారంకు వెళ్లి పరామర్శించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. మే 13వ తేదీన జరిగిన ఎన్నికలకు సంబంధించి పల్నాడు జిల్లాలో జరిగిన గొడవల్లో బిజెపి నేత రామకృష్ణపై అక్రమంగా తప్పుడు కేసులు బనాయించి న,మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కక్ష పూరితంగా హత్యాయత్నం కేసులో 307 సెక్షన్లు క్రింద రెండు తప్పుడు కేసులను నమోదు చేయించి, అరెస్ట్ చేసి గుంటూరు కారాగారంలో పెట్టడం జరిగిందన్నారు.

గురువారం రోజు రామకృష్ణని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని - సమయానికి మందులు తీసుకోవాల్సిందిగా సూచించి వారికి జిల్లా పార్టీ మరియు రాష్ట్ర పార్టీ అండగా నిలబడుతుందని, వారికి వారి కుటుంబానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సైతం భరోసా ఇచ్చినట్లు తెలిపారు. తదనతరం కేసును వాదిస్తున్న లాయర్లు సుబ్బారావు, ఉదయశ్రీతో న్యాయ పరంగా అనేక అంశాలు మాట్లాడడం జరిగిందని అన్నారు.

## నేడు నియోజకవర్గానికి కన్నా రాక

### భారీ ర్యాలీతో స్వాగతం పలుకనున్న తెదేపాశ్రేణులు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణకి స్వాగతం పలు కుతూ శుక్రవారం నందిగామ అడ్డరోడ్డు నుంచీ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు సత్తెనపల్లి రురల్ మండల పార్టీ ప్రెసిడెంట్ ఆళ్ళ అమరేశ్వరరావు బుధవారం తెలిపారు. అనంతరం రఘురాం నగర్‌లో గల ప్రజావేదిక నందు 10 గంటలకి కార్యకర్తలకు అందు బాటులో ఉంటారని తెలిపారు. కావున సత్తెనపల్లి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు మేజర్‌న్యూస్:

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం పెట్టుకొని సార్వత్రిక ఎన్నికలకు పెదకూరపాడు నియోజకవర్గం లో నన్ను నిలబడమని నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఉమ్ము



కానికుండా గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల అండదండలతో అత్యధిక మెజారిటీతో గెలిపించారు మేమందరం మన ప్రియతమ నాయకుడు జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడుకి పెదకూర పాడు గడ్డ మీద టిడిపి జెండా ఎగురవేసి కానుకగా ఇచ్చామని తెలిపారు.

## ఎవ్వరిని వదిలిపెట్టం ...చట్టానికి అందరూ సమానమే: జిల్లా ఎస్పీ

పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్: పల్నాడు జిల్లాలో కౌంటింగ్ సందర్భంగా ఫలితాలు విడుదలైన తర్వాత నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం, ఇప్పటికి 60 మందిని అరెస్టు చేయటం జరిగిందని. జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్ అన్నారు. పల్నాడు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కౌంటింగ్ సందర్భంగా ఫలితాలు విడుదలైన తర్వాత జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో వున్నప్పటికీ కొంతమంది గుంపులుగా చేరి గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రభుత్వాస్తులను ధ్వంసం చేసి, ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేసిన అన్ని సంఘటనలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుల దర్యాప్తును ప్రత్యక్షంగా ఎస్పీ పర్యవేక్షిస్తూ దర్యాప్తు అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని దీనిలో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 38 కేసులు నమోదు చేసి,274 మందిని ముద్దాయిలుగా గుర్తించి,85 మందిని అరెస్టు చేయడం జరిగినది. కొంతమంది పరారీలో ఉన్నారు వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ ఒక్క రోజే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 72మందిని అరెస్టు చేశామని వారినీ రిమాండ్ కి పంపిస్తామని తెలియజేశారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తులైన గ్రామ సచివాల



యాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లపై దాడులు చేసిన, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసిన, వ్యక్తిగత దాడులకు పాల్పడిన అట్టి వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలెవ్వరూ కూడా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడరాదని, కవ్వింపు చర్యలకు పాల్పడరాదని, విజయోత్సవ ర్యాలీలకు దూరంగా ఉండాలని ఇటువంటి వాటిలో పాల్గొంటే అట్టి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన అమరావతి యువనాయకులు

పెదకూరపాడు (అమరావతి) మేజర్ న్యూస్: సార్వత్రికి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన భాష్యం ప్రవీణ్ కు గురువారం గుంటూరు లోని భాష్యం ప్రవీణ్ టిడిపి కార్యాలయం లో దుశాల్వా కప్పి బొకే ఇచ్చి శు భాకాంక్షలు తెలిపిన అమరావతి తెలుగుదేశంపార్టీ యువ నాయకులు గుడిసె కిరణ్ గొట్టేం చంద్రశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు ఇలాంటి అవరోధాలు ఎన్నో అధిగమించాలని మా ప్రియతమ



నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ప్రజానేత పెదకూరపాడు ప్రజల మొన్ననే దోచుకున్న మహా నీయుడు మా అన్న భాష్యం ప్రవీణ్‌కు మంత్రి పదవి తగ్గాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.